"మీరు చేయగలరని నమ్మండి మరియు మీరు సగం దూరంలో ఉన్నారు." థియోడర్ రూజ్వెల్ట్

"మన వెనుక ఉన్నది మరియు మన ముందు ఉన్నది మనలో ఉన్నదానితో పోలిస్తే చిన్న విషయాలు." రాల్ఫ్ వాల్డో ఎమర్సన్



"ఆనందం అనేది సిద్ధంగా ఉన్న విషయం కాదు. అది మీ స్వంత చర్యల నుండి వస్తుంది." దలైలామా

మట్టి వినాయక ప్రతిమలే పర్యావరణానికి మేలు

- క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఇంటి వద్దకే మట్టి విగ్రహం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గణేశ్ చతుర్థి పండుగ వేడుకలు పర్యావరణహితంగా జరుపుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రజా సదన్ లో మంగళవారం పర్యావరణ ఇంజనీర్ బి. కరుణశ్రీ మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి అందజేశారు . ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను వాడటం ద్వారా నదీ జలాలు కలుషితం కాకుండా కాపాడవచ్చని, భక్తి-ప్రకృతి రెండింటినీ పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే ఇంటి వద్దకే మట్టి విగ్రహాలు డెలివరీ అవుతాయని అన్నారు. మన భక్తిని ఆచరిస్తూనే పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి - శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు బి.కరుణ శ్రీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి వివరించారు.

టీడీపీలో సంస్థాగత ఎన్నికలు అన్నీ పారదర్శకమే

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : టీడీపీలో అన్ని ఎన్నికలు పారదర్శకంగా ఉంటాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు.అన్ని వర్గాల వారికి అవకాశం ఉంటుందిపార్టీ ప్రయోజనాలకు , సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నవారిని సెలెక్ట్ చేస్తున్నాం అని అన్నారు. దేశంలో 1200 పార్టీలున్నాయి. టీడీపీలో ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయి ఇవాళ్టితో రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ అధ్యక్షులను నియమిస్తాం అని తెలిపారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టీడీపీలో వార్డు అధ్యక్షుడు నుంచి జాతీయ అధ్యక్షుడు వరకూ పారదర్శకంగా జరుగుతుంది వై ఎస్ విజయమ్మను అధ్యక్షురాలు పదవి నుంచి తొలగించేందుకు వైసీపీ ఓసారి ప్లీనరీ పెట్టుకుంది అని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతి రెండేళ్లకోసారి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. ఎంపికకు సంబంధించి అందరి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటాం అని తెలిపారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుంది.కూటమి ప్రభుత్వ స్వచ్ఛత పాలనతో వైసీపీలో గుబులు రేగుతుంది.ప్రజల్లో అశాంతిని కలిగించేందుకు వైసీపీ ఫేక్ ప్రచారంకు పాల్పడుతోందని అన్నారు.మానవత్వం లేని జగన్ విష ప్రచారం చేయిస్తున్నాడు స్టీల్ ప్లాంట్ పై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారు జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొకలా వ్యవహరిస్తున్నాడు అని అన్నారు 14,500 కోట్ల నిధుల్ని తెచ్చి చంద్రబాబు ప్రయివేటీకరణకు బ్రేక్ వేశారు డి ఎస్ సి నియామకం పైనా జగన్ అయోమయం కలిగిస్తున్నాడు. చంద్రబాబు అంటే డి ఎస్ సి డి ఎస్ సి అంటే చంద్రబాబు అని అన్నారు. బొమ్మలు లేని బుక్స్ ను మంత్రి లోకేష్ పిల్లలకు అందిస్తున్నారు.జగన్ కి అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు, వస్తె స్వాగతిస్తాం అని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు , మేయర్ పీలా శ్రీనివాసరావు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు శాసన మండలి సభ్యులు పరిశీలకులు శ్రీరాంరెడ్డి గోపాల్ రెడ్డి, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కురుపూడి సత్తిబాబు, శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు , కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ స్టిక్కర్‌తో హల్ చల్

- బ్లాక్ స్కార్పియో వాహనం ఆంధ్రప్రదేశ్‌ది, ఎమ్మెల్యే స్టిక్కర్ తెలంగాణది
- నకిలీ ఎమ్మెల్యే స్టిక్కర్లతో నడుస్తున్న స్కార్పియో వాహనం గుర్తింపు
- తనిఖీలలో హాకీ బ్యాట్లు వాహనంలో గుర్తించిన పోలీసులు

రాప్తాడుః రాప్తాడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే స్టిక్కర్ తో కలకలం రేపింది. ఏకంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు చెందిన స్టిక్కర్ తో ఆంధ్ర ప్రదేశ్కు చెందిన బ్లాక్ స్కార్పియో వాహనం జిల్లాలో కలకలం రేపింది. ఈ అంశానికి సంబంధించి స్కార్పియో లో ఏకంగా హాకీ బ్యాట్లతో హల్చల్ రేపారు. గతంలోనూ అనంతపురం జిల్లాలో నకిలీ ఎమ్మెల్యే స్టిక్కర్లతో యువకులు హల్చల్ చేసిన నేపథ్యంలో మరోసారి ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. దీంతో విస్తృతస్థాయిలో తనిఖీలు చేపట్టిన సికేపల్లి మండల పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు స్కార్పియో వాహనంలో భారీ ఎత్తున హాకీ బ్యాట్లను పెట్టుకుని దాడులకు పాల్పడుతున్నట్లుగా అనుమానం రావడంతో ఈ అంశానికి సంబంధించి తీవ్ర దుమారం రేగింది. గతంలో సికె పల్లి మండలం గంగినేపల్లి గ్రామ గొడవల్లో ఇలాంటి హాకీ స్టిక్లతో దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకోవడంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సికె పల్లి మండల ఎస్సై జరిగిన అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ స్కార్పియో వాహనంలో హాకీ బ్యాట్లను పెట్టుకుని తిరుగుతున్న గ్యాంగ్ ను అదుపులోకి తీసుకున్నామని ఆయన వెల్లడించారు. రాప్తాడు నియోజకవర్గంలోని సికె పల్లి మండలంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు చెందిన స్టిక్కర్ కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన బ్లాక్ స్కార్పియో ఉండడంతో పోలీసులు అనుమానించారు. దీంతో ఈ అంశం అత్యంత చర్చనీ అంశంగా మారింది. ప్రధానంగా ఈ అంశంలో గతంలో జరిగిన దాడులకు ఇలాంటి వ్యవహారమే కారణం కావడంతో ఈ వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు.

సంస్కారం లేని జగన్

- కష్టపడి రాణించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులని అభినందించే
- విద్య ద్వారానే సామాజిక మార్పు
- స్వర్గీయ ఎన్ టి ఆర్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు
- ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దళిత, పేద విద్యార్థుల్లో సంతోషం వెల్లివిరుస్తోందని వారి ఆత్మగౌరవం, భవిష్యత్తై కొత్త ఆశలు కలుగుతున్నాయని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం విద్యను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురుకుల పాఠశాలల్లో కష్టపడి చదివి ఐఐటీ, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో రాణించిన 55 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల బహుమతి అందజేశారు. గురుకులాల్లో చదువుతున్న 1,17,600 మంది విద్యార్థులు ఎస్ఎస్సీలో 89.5%, ఇంటర్లో 94.2% ఉత్తీర్ణత సాధించారు. అలాగే నీట్ పరీక్షలో 31 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం ఈ విద్యా విధానం ఎంత సమర్థవంతమైందో చూపిస్తుందన్నారు. ఈ ఏడాది 1500 మంది విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.స్వర్గీయ ఎన్టీఆర్ 1983లో గురుకుల పాఠశాలలను స్థాపించారని, తెలుగుదేశం పాలనలోనే ఈ పాఠశాలలకు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, శెట్టి గోఖినాథ్ ఐపీఎస్, గంధం చంద్రుడు ఐఏఎస్ , రాజ్ కుమార్ ఐపీఎస్ ఇలాంటి వారు చాలా మంది ఐఏఎస్ , ఐపీఎస్ లు ఉన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ఐఏఎస్, ఐపీఎస్ లుగా దేశానికి సేవలందిస్తున్నారు.గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత విద్యార్థుల విజయాలపై ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. దళిత పిల్లల చదువు, అభివృద్ధి ఆయనకు ఇష్టం లేదా..? జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల విద్యపై ఎలాంటి శ్రద్ధ చూపలేదు. రాజకీయ ప్రయోజనాల కోసం ఐపీఎస్ వాడుకోని వారిని జైలు మొఖాలు చూసేలా చేశారని విమర్శించారు.

2027 నాటికి కేంద్రం సహకారంతో పోలవరం పూర్తి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- కాంగ్రెస్ దేశంలో వైషమ్యాలు పెంచే ప్రయత్నం చేస్తుంది
- గత ప్రభుత్వం పండగలపై టాక్సులు పెట్టి ఆంక్షలు విధించింది
- ఉచిత కరెంటుతో పండుగలకు సహకరిస్తున్న కూటమి ప్రభుత్వం
- ఏడాది కాలంలో ఏపీకి 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం పూర్తిచేసేలా అన్ని చర్యలు చేపట్టినట్లు దీనికి కేంద్రం సహకారం పూర్తిగా ఉన్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తెలిపారు. కాకినాడ జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన మంగళవారం నిర్వహించారు. చాయ్ పే చర్చ, మల్లాడి సత్య లింగ నాయకర్‌కు ఘన నివాళులు, టూ టౌన్ సెంటర్ నుంచి నాయకులు కార్యకర్తలతో శోభాయాత్ర ర్యాలీగా నిర్వహించారు. అనంతరం సూర్య కళామందిరంలో భారతీయ జనతా పార్టీ విస్తృత సమావేశాన్ని కోలాహలంగా నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ 19వ జిల్లా యాత్రగా కాకినాడ లో పర్యటించినట్లు పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధికి లో పరుగులు పెడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం వినాయక చవితి పండుగలకు నిర్వహించే పందిళ్లకు ఉచిత కరెంటు నిబంధనలు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లను అభినందించారు. గత ప్రభుత్వం పండగలపై టాక్సులు పెట్టి పోలీసులతో ఆంక్షలు విధించి హిందువులపై పెత్తనం చెలాయించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో వైశాల్యాలు పెంచే ప్రయత్నం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యమవుతుందని, గత ఏడాది కాలంలో ఏపీకి 10 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వివరించారు. రాబోయే దుర్గా నవరాత్రులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రధానమంత్రి మోడీ కాకినాడ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తున్నారన్నారు. కోతకు గురవుతున్న ఉప్పాడ సముద్ర తీరంలో జియో టాగ్‌లైన్ నిర్మాణానికి కృషి జరుగుతోందని, మడ అడవులు అభివృద్ధికి చర్యలు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్రం ద్వారా అనేక పరిశ్రమలు రాష్ట్రానికి రాబోతున్నాయన్నారు. ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ కాలంలో పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. కాకినాడ జిల్లా బిజెపి కమిటీ సమైక్యంగా అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చాక సోలార్ కరెంటు ఉత్పత్తిపై చర్యలు చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం సూర్య గృహ్ పేరుతో కేంద్ర పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇండియా కూటమి రోజుకో అబద్ధం ప్రచారం చేస్తోందని విమర్శించారు. కూటమి పాలన బాగుందన్నారు. కూటమి భాగస్వాములతో కలిసి ముందుకు వెడతామన్నారు. కాకినాడ స్మార్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. కాకినాడ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు, విద్యుత్ తీగలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం కోటిపల్లి రైల్వే లైన్‌కు తన వాటా నిధులు ఇవ్వని కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న యెనిమిరెడ్డి మాలకొండయ్య, జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం.	13(2) నోటీసు తేదీ మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేదీ
(Loan A/C No.) 23660000767515, నరి రామాంజనేయులు, నరి సావిత్రి	15-మే-25 Rs. 6,31,684/- 15-మే-25 నాటికి ఆరు లక్షల ముప్పై ఒక్కవేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే	21-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: అనంతపురము ఆర్.డి. మరియు అనంతపురము ఎస్.ఆర్.డి.లో కక్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆస్తి ఈ క్రింది వివరణతో ఉంది. వార్డ్.4 సర్వే నెం. 277-4బి పైకి ^ పైకి 0.01.65 డోర్ నెం.4-7 అసెస్మెంట్ నెం.274 బౌండ్స్: తూర్పు - పడమర మధ్య కొలతలు: 45 అడుగులు లేదా 13.71 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 16 అడుగులు లేదా 4.87 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: A.C. 0.,1.65 సెంట్లు లేదా 80 చదరపు గజాలు. తూర్పు: రోడ్డు, పడమర: ఎద్దుల రామాంజి ఇంటి ప్లాట్ నెం.5, ఉత్తరం: గాండ్ల శేఖర్ బహిరంగ స్థలం దక్షిణం: వెంకటేసులు ఇల్లు		
(Loan A/C No.) 23660000981432, బి నాగ వేణి, ఇత్తల శంకర్ రెడ్డి	28-మే-25 Rs. 6,78,473/- 27-మే-25 నాటికి ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే	21-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఈ ఆస్తి అనంతపురం ఆర్.డి. మరియు పామిడి ఎస్.ఆర్.డి. గార్లదిన్నె మండలం, సిరివరం గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది, ఇంటి తలుపు నెం. 3-77A కింది వివరణలో పరిమితుల్లో ఉంది. నేచర్ గవర్నమెంట్ ప్రభుత్వ సర్వే నెం.94-2, ఎ.0 1.07పైకి, ఎ.సి. 0.36 పైకి, ఎ.సి. 0.03, కథా నెం.708, తలుపు నెం. 3-77A. కొలతల మధ్య: తూర్పు-పడమర:40 అడుగులు లేదా 12.20 మీటర్లు ఉత్తర-దక్షిణ:33 అడుగులు లేదా 10.065 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 146.66 చదరపు గజాలు. ఇంటి మధ్య కొలతలు: తూర్పు - పడమర : 24 అడుగులు లేదా 7.32 మీటర్లు ఉత్తరం - దక్షిణం : 14 అడుగులు లేదా 4.27 మీటర్లు, మొత్తం విస్తీర్ణం 336 చదరపు అడుగులు తూర్పు: అంగన్‌వాడి పాఠశాల, పడమర: రోడ్డు, ఉత్తరం: సువర్ణమ్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు		
(Loan A/C No.) 23660001222454, యం రాజశేఖర్, మరెల్ల పరలక్ష్మి	4-డిసెంబర్-24 Rs. 6,21,127/- 13-నవంబర్-24 నాటికి ఆరు లక్షల ఇరవై ఒక్క వేల నూట ఇరవై ఏడు రూపాయలు మాత్రమే	21-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: అనంతపురం ఆర్.డి. మరియు పామిడి ఎస్.ఆర్.డి. గార్లదిన్నె మాడల్, కల్లూరు గ్రామ పంచాయతీ అగ్రహారం గ్రామ పొలం పరిధిలో ఉన్న ఈ ఆస్తి, ఈ క్రింది పరిమితుల్లో ఉన్న డి.నెం.7-276-1 కలిగిన ఇల్లు ప్రకృతి ప్రభుత్వ డ్రై సైట్. నం. 186 ఎ.సి. 12.93 పైకి ఎ.సి. 1.47 పైకి ప్లాట్ నంబర్. 8 విస్తీర్ణం 49.77 చదరపు గజాల మధ్య తూర్పు నుండి పడమర వరకు 28 అడుగులు లేదా 8.54 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 16 అడుగులు లేదా 4.88 మీటర్లు మొత్తం విస్తీర్ణం 49.77 చదరపు గజాలు తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: మేరెల్ల లక్ష్మీదేవి ఇల్లు, ఉత్తరం: ఓపెన్ సైట్ అనంతమ్మ, దక్షిణం: మేరెల్ల లక్ష్మీదేవి ఇల్లు		
(Loan A/C No.) 23630000013355, కనూరి యేడుకొండలు, కనూరి లక్ష్మి	15-మే-24 Rs. 10,23,632/- 02-మే-24 నాటికి పది లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే	22-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేవరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెల్లచింతలగుం గ్రామం %ఉ% గ్రామ పంచాయతీ R S నం. 58 పరిధిలో 298-45 చదరపు గజాల స్థలం, RCC భవనం డో. నంబర్ 1-47 తో సరిహద్దులతో సహా. పైన పేర్కొన్న సరిహద్దులలో 298-45 చదరపు గజాల స్థలం, RCC భవనం డో. నంబర్ 1-47 తో పాసేజ్ వే. డ్రైనేజ్ వే మరియు అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో. తూర్పు: 42-2 అడుగుల పంచాయతీ రోడ్డు, పశ్చిమ: 42-3 అడుగుల ఇల్లు మరియు ఇల్లూరి పెంటల రాజు స్థలం, ఉత్తరం: 63-5 అడుగుల పంచాయతీ రోడ్డు, దక్షిణం: 63-5 ఇల్లు మరియు కానూరి వెంకటరావు స్థలం		
(Loan A/C No.) 23660000766887, మారేడు జయరాజు, మరేడు మణి	18-జూలై-24 Rs. 10,65,095/- 17-జూలై-24 నాటికి పది లక్షల అరవై ఐదు వేల తొంభై ఐదు రూపాయలు మాత్రమే	22-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆస్తి బేరింగ్ నెం. RS No-48లో 146-66 చ॥ గజాల విస్తీర్ణం, డోర్ నెం.1-79 రావికంపాడు గ్రామం మరియు పంచాయతీ, కామవరపుకోట మండలం, ఏలూరు జిల్లా పద్ద ఉంది. తూర్పు: 31-0 అడుగుల ఆస్తి సూరగాని వెంకయ్యమ్మ, పశ్చిమం: 29-0 అడుగుల ఆస్తి సూరగాని రామకృష్ణ, ఉత్తరం: 44-0 అడుగుల ఇల్లు వేముల మాణిక్యం, దక్షిణం: 44-6 అడుగుల పంచాయతీ రోడ్డు		
(Loan A/C No.) 23660000846317, కలపల కనకరాజు, కనపల లక్ష్మి	21-ఆగస్టు-24 Rs. 6,29,339/- 13-ఆగస్టు-24 నాటికి ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే	22-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం రిజిస్ట్రార్ కార్యాలయం, తాడువాయి గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో., R S నెం-154-1 271 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలో Rcc పైకప్పు నివాస భవనం No1 D.2 సంఖ్య-1 బేరింగ్ 57 అడుగుల పంచాయితీ రోడ్, పశ్చిమం: 38-8 అడుగుల ఇల్లు మరియు గొర్రెపాటి రాముని స్థలం, ఉత్తరం: యేలేటి మంగమ్మ యొక్క 53-8 అడుగుల స్థలం, దక్షిణం: 48 అడుగుల పంచాయతీ రోడ్డు		
(Loan A/C No.) 23630000005761, పుచ్చకాయల వినయ్, పుచ్చకాయల లక్ష్మి ప్రియ	23-సెప్టెంబర్-24 Rs. 10,49,186/-13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల నలభై తొమ్మిది వేల నూట ఎనభై ఆరు రూపాయలు మాత్రమే	22-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గోపాలపురం గ్రామం & పంచాయతీ పరిధిలో, R.S.No.218/4 విస్తీర్ణంలో 85 12 చదరపు గజాల స్థలం Rcc తో 520 చదరపు అడుగుల భవనం పాత డో.నం. 9118 కొత్త డో.నం.12-80 సరిహద్దుల లోపల ఉంది. అందులో పైన పేర్కొన్న సరిహద్దులలో 85-2 చదరపు స్థలం Rcc భవనం పాత డో.నం. 9-118 కొత్త డో.నం.12-80 పాసేజ్ వే, డ్రైనేజ్ వే మరియు అన్ని సాధారణ మరియు సౌకర్య హక్కులతో ఉంది. తూర్పు: 30-4 అడుగుల మిగిలిన 1వ తలుపు తాటిపాక వెంకట రామ తులసి స్థలం, పశ్చిమం: 30-4 అడుగుల పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 25-2 అడుగుల ఇల్లు & చిమల సీతయ్య స్థలం, దక్షిణం: 285-2 అడుగుల ఇల్లు & బొంత సూరిబాబు స్థలం		
(Loan A/C No.) 23630000005361, యంత్రపాటి రాజు, యంత్రపాటి సంతోషి	28-నవంబర్-24 Rs. 8,01,825/- 13-నవంబర్-24 నాటికి ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే	22-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గోపాలపురం గ్రామం & పంచాయతీ పరిధిలో, R.S.No.444/1A 72 చదరపు గజాల స్థలం RCC భవనంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో డో.నం. 6-57 పై సరిహద్దులల్లో 72 చదరపు గజాల స్థలం RCC భవనంతో గ్రౌండ్ ఫ్లోర్‌తో బేరింగ్ నం. D.No. 6-57, పాసేజ్ వే డ్రెయిన్లు E వే A తో అన్ని సాధారణ మరియు సౌలభ్య హక్కులతో. తూర్పు: కండెల్లి పెద నాగయ్య ఇల్లు, పశ్చిమం: కండెల్లి పెద నాగయ్య ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు		
(Loan A/C No.) 23660002137537, శీలం మంగరాజు, శీలం భూలక్ష్మి	28-నవంబర్-24 Rs. 7,99,181/- 13-నవంబర్-24 నాటికి ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల నూట ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే	22-ఆగస్టు-25
తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణం మరియు రూ. నెం. 78-3 పైన పేర్కొన్న సరిహద్దులలో డో. నెం. 20-2-10 దగ్గర RCC భవనంతో 121 చదరపు గజాల స్థలం డో. నెం. 20-2-10 దగ్గర RCC భవనంతో 121 చదరపు గజాల స్థలం అసెస్‌మెంట్ నెం. 1698548765 పాసేజ్ వే మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: జెట్టి రాంబాబు స్థలం, పశ్చిమం: ఇల్లు మరియు దేవి స్థలం, ఉత్తరం: శీలం రాంబాబు ఇల్లు, దక్షిణం: కార్యనిర్వాహకుల స్థలం		
(Loan A/C No.)